# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఆయన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం మహేశ్వరంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భ ంగా నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో గ్రామ దేవతలు సంస్కృతి, సంప్రదాయాలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాల పండుగను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితు లు ఏర్పడి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పుష్కలంగా వర్షాలు కురవాలని పాడి పంట చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్, మల్లేష్, హరికృష్ణ, ఎట్టయ్యా, జంగయ్య, యాదయ్య, కుమార్, పరమేశ్, నరేష్, శ్రీను, కావలి జంగయ్య, మహేష్, శివరామకృష్ణ, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంభీపూర్ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలోని శాంభీపూర్‌లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో, శాంతి--సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీసరి మహేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, ఆర్కల విజయ్ గౌడ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జ్ కొలన్ రాజశేఖర్, యాది రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శాంభీపూర్ మహేందర్ యాదవ్, శంకర్, సత్తయ్య, హన్మంత్, సిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ లో ఘనంగా బోనాల ఉత్సవాలు.

పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్సవాలను భక్తి, ఐక్యతతో నిర్వహించడం ఆనందదాయకమని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారుతుక్కుగూడ 66వ డివిజన్‌లో కొలువై ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారిని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమ్మవారి దయతో పుష్కలంగా వర్షాలు కురవాలని పంటలు పాడి పంట చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రవి నాయక్, రెడ్డి గళ్ళ సుమన్, మాజీ ఎంపీపీ సురేష్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు ఉప్పునూతల శ్రీనివాస్, వీరేష్ గౌడ్, లక్ష్మయ్య, సామెల్ రాజ్, వెంకట్ రాజిరెడ్డి, శ్రీలత, నాసర్ ఖాన్, వెంకటేష్ యాదవ్, రత్నం అశోక్, అన్వేష్, ప్రభు చారి, మాజీ సర్పంచ్ అత్తని కౌసల్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి




**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ప్రజల మధ్యే ఉంటూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తి దాయకమని పలువురు నాయకులు కొనియాడారు.మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లోని వారి నివాసంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భం వేదికగా బాలాపూర్ సర్పంచ్ గా ఎన్నికై రాజకీయ రంగంలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు అడుగుపెట్టి 20 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు ఘనంగా అభినందించారు. చిగిరింత నర్సింహారెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, అనంతరం బడంగ్ పేట్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలను అందించారు. చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్ సర్పంచిగా, మహిళా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శిగా, బడంగ్ పేట్ మేయర్‌గా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారు. రెండు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో అంకితభావంతో సేవలు అందిస్తున్న చిగిరింత దంపతులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ప్రజా సేవను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షస్తూ పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, గిరి ముదిరాజ్, చిగురింత పారిజాత నరసింహారెడ్డి పి.ఏ విక్రమ్ రెడ్డి , పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి పట్టణంలో ఆగస్టు 22 పెద్దమ్మ బోనాలు.





**మన తొలి వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్** ఆగస్టు 23న గ్రామ దేవతల బోనాలు. భువనగిరి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఆగస్టు 22 శనివారం శ్రీ పెద్దమ్మ తల్లికి 23 ఆదివారం ఆయా వార్డులలో ఉన్న గ్రామదేవతలకు బోనాలు సమర్పించాలని పట్టణంలోని ముదిరాజ్ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం కిసాన్ నగర్ లోని పెద్దమ్మ దేవాలయంలో ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ సమావేశం నాయకులు పెంట నరసింహ, ఇట్ట బోయిన గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి బోనాలు ఆయా వార్డుల నుండి డప్పు చప్పులతో ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు సాధు విజయకుమార్, కుక్క దూగు సోమయ్య, కొలుపుల వివేకానంద, తుపాకుల శ్రీను, జంగిటి రవి, గుర్రాల శివ, ఉడుత భాస్కర్, తుమ్మల నాగేష్, ఎనబోయిన జహంగీర్, కనక బాలరాజు, బండి జంగయ్య, వెంట్రుక భాస్కర్, పాల్గొన్నారు.

## జంగంమెట్ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా తొలి బోనం సమర్పణ

**500 మంది మహిళలకు చీరల పంపిణీ**



**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట, ప్రతినిధి శైలేష్ కుమార్,** చాంద్రాయణగుట్ట, నియోజకవర్గం ఫలక్‌నుమా జంగంమెట్‌లోని ప్రసిద్ధ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఆషాఢ మాస తొలి బోనం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పర్వతాల రాజేందర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు బోనాలు, ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం భక్తి నామాలతో మారుమోగింది.అన్నదాన కార్యక్రమంఅనంతరం 500 మంది మహిళా భక్తులకు పర్వతాల రాజేందర్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. చీరలు అందుకున్న అడపర్చులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు ప్రతి సంవత్సరం ఆషాఢ బోనాలను ఇదే ఉత్సాహంతో నిర్వహిస్తాం. భక్తులకు సేవ చేయడమే మా లక్ష్యం. మహిళలకు చిన్న కానుకగా చీరలు పంపిణీ చేశాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మరియు మణి శంకర్, సాయి కిరణ్, సాయి ఉదయ్, అఖిల్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేవూరి ధర్మేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, జగదీష్ రెడ్డి



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగస్టు02** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మరియు మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నేవూరి ధర్మేందర్ రెడ్డికి వారు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను, మరిన్ని విజయాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌ల పంపిణీ



**మనతొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగస్టు02** మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, ఉస్మానియా ముద్దుబిడ్డ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో మోత్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని (గ్రాంజ) రోగులకు, అలాగే స్థానిక వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొని రోగులకు స్వయంగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. నేవూరి ధర్మేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చేతరాశి వెంకన్న, ఆనందాసు విద్యాసాగర్, జిట్ట సాయికుమార్, దాసరి నరేష్, గుగ్గిళ్ళ కృష్ణ, కందుకూరి యాదగిరి, అజయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌస్‌కొండ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్** పోచంపల్లి మండలం గౌస్‌కొండ గ్రామంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోనాల ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ మునుకుంట్ల నరేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఉప్పునూతల వెంకటేష్ గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

